జైత్ర
మల్టీ స్పెషాలిటీ
హాస్పిటల్



PRGI NO TGTEL/26/A2948

జ్యోతి
# శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్ ॥సంపుటి:1 ॥ సంచిక: 1 ॥ ఆదివారం॥ 31-5-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-



ఆరోగ్యవంతమైన మెడ్చల్ కోసం నమ్మకమైన వైద్య నిపుణులు
అత్యుత్తమమైన సేవలు,
ప్రతి అడుగులో మరింత శ్రద్ధ.

జైత్ర
మల్టీ స్పెషాలిటీ
హాస్పిటల్

మా ప్రత్యేకతలు
- అత్యవసర & క్రిటికల్ కేర్
- ప్రమాద సేవలు
- ప్రసూతి & గైనకాలజీ
- ఆర్థోపెడిక్స్
- జాయింట్ రీప్లేస్‌మెంట్స్
- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ
- మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ
- పిల్లల వైద్యం & శిశు సంరక్షణ
- న్యూరాలజీ • న్యూరోసర్జరీ
- ప్లాస్టిక్ సర్జరీ • పల్మనాలజీ
- యూరాలజీ • డెర్మటాలజీ
- సైకియాట్రీ • ఫిజియోథెరపీ




నమ్మకమైన వైద్యం | నైతిక వైద్య సేవలు | చికిత్సే ముందుగా | నిపుణుల క్లినికల్ సంరక్షణ

అన్ని ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ సౌకర్యం | 24/7 అత్యవసర సేవలు | అత్యాధునిక అంబులెన్స్

+91 85230 89599 +91 86889 09384

www.jaitrahospitals.com - ITI పక్కన, NH 44, చంద్ర నగర్, మెడ్చల్, తెలంగాణ - 501401.



జ్యోతి
శ్వేత
JYYOTHI SHWETHA


శ్వేత తెలుగు దినపత్రిక ఈరోజు పాఠకులకు చేరే శుభ సందర్భంలో
ఆర్ఎస్ యూజర్ పబ్లికేషన్స్ సంస్థ యాజమాన్యం



**Dr. Adwaitha**
MBBS



**KRJ Santhosh**



**Uday V**



**Swetha Priya V**
Surjical Dietition (UK)
M.Sc Nutrition, M.Sc PM (UK)

వారికి జైత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
తరఫున శుభాభినందనలు



**Dr. Tejaswi Raju Kumar**
MBBS, M.S. OBG, FMAS, FRM.

జైత్ర
మల్టీ స్పెషాలిటీ
హాస్పిటల్

Design: gkskg.com - 7032706040

All Insurances Cashless Available | 24/7 Emergency Services | Ambulance Services

+91 85230 89599 +91 86889 09384

Web: www.jaitrahospitals.com Mail: info@jaitrahospitals.com Address: Beside ITI, NH 44, Chandra Nagar, Medchal, Telangana 501401.

Trusted Healthcare Expertise for a Healthier Medchal

# Excellence in care, every step of the way.

JAITRA MULTI SPECIALITY HOSPITAL




**Trusted Healthcare | Ethical Practices | Patient First | Expert Clinical Care**

## Our Specialities

- Emergency & Critical Care
- Accident Care
- Obstetrics & Gynaecology
- Orthopedics
- Joint Replacements
- General Medicine
- General Surgery
- Maxillo Facial Surgery
- Paediatrics & Neonatology
- Neurology
- Neurosurgery
- Plastic Surgery
- Pulmonology
- Urology
- Dermatology
- Psychiatry
- Physiotherapy

All Insurances Cashless Available | 24/7 Emergency Services | Ambulance Services

+91 85230 89599 +91 86889 09384

Web: www.jaitrahospitals.com Mail: info@jaitrahospitals.com Address: Beside ITI, NH 44, Chandra Nagar, Medchal, Telangana 501401.

JAITRA
MULTI SPECIALITY HOSPITAL

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్ ‖ సంపుటి:1 ‖ సంచిక: 1 ‖ ఆదివారం ‖ 31-5-2026 ‖ పేజీలు: 8 ‖ వెల 3/-



# గొడ్డలితో రాజకీయాలు చేస్తారా?

## ఇలాంటివాళ్లు ప్రజాస్వామ్యానికి పనికిరారు

## మీడియాతో చిట్ చాట్ లో సీఎం చంద్రబాబు

గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్ది సైకోలో ఫ్రస్టేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారని చెప్పారు.'వైఎస్సార్సీపీ నెవ్వర్ ఎగైన్, ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్' అనేది కూడా ప్రజల నినాదంగా మారుతోందని సీఎం వెల్లడించారు. ఇప్పుడు వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు తనకు కూడా కొన్ని తెలియవన్నారు.

అమరావతి, మే, 30; 30 ఏళ్ల క్రితమే కడప జిల్లాలో పాలెగాళ్ల రాజ్యంపై వేసిన పుస్తకాన్ని ఇప్పుడు అందరూ చదువుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారని స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. నక్సలైట్లు గన్ తో రాజ్యాధికారాన్ని సాధించలేరని చంద్రబాబు పేర్కొన్నారు. అలాంటిది వీళ్లు గొడ్డలితో ఎలా రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. హత్య రాజకీయాలు చేసిన వారు రాష్ట్రాన్ని పరిపాలించవచ్చు? కానీ బాధితులు మాత్రం జిల్లా రాజకీయాలు చేయకూడదన్నట్లుగా? వీరి సిద్ధాంతం ఉందని విమర్శించారు. వివేకా హత్య కేసులో సునీత పోరాటంలో న్యాయం ఉందన్నారు. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉందని తెలిపారు. సునీత పోరాటం కారణంగానే ఇప్పటికీ వివేకా హత్య కేసు సజీవంగా ఉ ందని చెప్పారు. నేటి తరానికి తరువాయి 2 వ పేజీలో...



# పట్టణ పేదలకు 'పెద్దన్న' కానుక ఇందిరమ్మ ఇళ్లు!

## గత ప్రభుత్వంలా ఊరికి 40 కి.మీ. దూరంలోకి నెట్టేయం

## పేదలు నివసించే నియోజకవర్గంలోనే సొంతింటి నిర్మాణం

## ప్రభుత్వ ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు

## బంజారాహిల్స్‌సమీకృత భవన శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్, మే 30: పట్టణ పేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారు నివసించే నియోజకవర్గ పరిధి లోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సొంతింటి కలతో ఎదు రుచూస్తున్న పేదలకు పెద్దన్నగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న కానుక ఇదని ఆయన అభివర్ణించారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలా ప్రజలను ఒకచోట తరువాయి 2 వ పేజీలో...



# చెత్త నుంచి సంపద సృష్టించడమే ధ్యేయం

## ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను సందర్శన

రాష్ట్రంలో చెత్త నుంచి సంపద సృష్టించే మార్గాలకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన అవసరాల భర్తీకి 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్లు ఎంతగానో దోహదపడతాయని ఏపీ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

పల్నాడు జిల్లా, మే 30: శనివారం పల్నాడు జిల్లా కొండవీ డులోని జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంటును సందర్శించిన ఆయన, చెత్తను వేరు చేయడం నుండి బాయిలర్లలో మండించి విద్యుత్ తయారు చేసే విధానాన్ని, మిగిలిన బూడిదతో ఇటుకలు తయారు చేసే ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. రాష్ట్రంలో ప్రతిరోజూ 7,200 టన్నుల పొడి చెత్త ఉత్పత్తి అవుతుండగా, ప్రస్తుతం తరువాయి 2 వ పేజీలో...



# అందుకే 'బంద్' పెట్టింద్రు

## 4 సార్లు పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన రేవంత్ సర్కారు

## ముషీరాబాద్ బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో కేటీఆర్

## గ్రామాల్లో జనాలు కాంగ్రెస్‌ను తిడుతున్నారని వ్యాఖ్య

# బీఆర్ఎస్‌కు సీఎం సవాల్

## ఫ్రీ కరెంట్ కొనసాగితే బీఆర్ఎస్ ఎన్నికల నుంచి తప్పుకుంటుందా..?

## ఉచిత విద్యుత్ ఎత్తేస్తారనేది పచ్చి అబద్ధం

## నేను తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు ఎందుకు మాట్లాడరు?

## బీఆర్ఎస్‌లోనే ఉంటానని కేసీఆర్‌పై ఒట్టేసి చెప్పగలరా?

## బీజేపీతో పొత్తు ఖాయం అంటూ సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు




తెలంగాణలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ప్రసక్తే లేదని, రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేసే ఆలోచనే కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అత్యంత స్పష్టమైన ప్రకటన చేశారు. ఒకవేళ తమ ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను నిలిపివేసినా లేదా మోటార్లకు మీటర్లు బిగించినా.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అస్సలు పోటీనే చేయబోదని ప్రతిపక్షాలకు గట్టి సవాల్ విసిరారు.

హైదరాబాద్, మే 30: మేము ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా కొన సాగిస్తే.. వచ్చే ఎన్నికల బరి నుంచి ప్రతిపక్ష బీఆర్ఎస్ తప్పుకుంటుందా? అని ఆయన నిలదీశారు. ప్రభుత్వం ప్రతిపాదించిన రైతు డిస్కంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను సీఎం శనివారం తీవ్రంగా ఖండించారు.


దేశంలోనే మొట్టమొదటిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా ఒక డిస్కమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అన్నదాతలకు 24 గంటల పాటు నాణ్యమైన, అంతరాయం లేని ఉచిత -2 వ పేజీలో...



# 3న డీకే ప్రమాణం

## సీఎల్పీ నేతగా ఏకగ్రీవ ఎన్నిక

బెంగళూరు: డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారైంది. జూన్ 3వ తేదీ సాయంత్రం 5:15 గంటలకు ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. వాస్తు నిపుణులు గురూజీ ఆరాధ్య స్వయంగా ఈ ముహూర్తాన్ని నిర్ణయించినట్లు శనివారం ప్రకటించారు. శివకుమార్ నివాసం వద్ద మీడియాతో మాట్లాడిన గురూజీ ఆరాధ్య, జూన్ 3 బుధవారం రోజు వృశ్చిక లగ్నంలో ప్రమాణ స్వీకారానికి శుభప్రదంగా ఉంటుందని తెలిపారు. వాస్తవానికి జూన్ 5వ తేదీని పరిశీలించినా, ఆ రోజు ఓ ముఖ్యమైన వ్యక్తి అందుబాటులో ఉండరన్న కారణంతో జూన్ 3ని ఖరారు చేసినట్లు ఆయన వివరించారు. శివకుమార్ జాతకానికి సంబంధించిన జ్యోతిష్యపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ బెంగళూరులోని అజ్జయ్య మఠాన్ని తరువాయి 2 వ పేజీలో...



# ఎల్‌నినో.. ఎంత పని జేస్తివి!

## ఈసారి రుతుపవనాలకు దెబ్బ

## ఐఎండీ తాజా నివేదికలో వెల్లడి

## దేశంలో సాధారణం కన్నా తక్కువ వానలు

దేశంలో 2026 నైరుతి రుతుపవ నాలపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక అంచనాలను విడుదల చేసింది. ఈ ఏడాది కేరళ సహా దేశంలోని చాలా ప్రాంతాల్లో 'సాధారణం కంటే తక్కువ' వర్ష పాతం నమోదవుతుందని శనివారం వెల్లడించింది. దీనికి ఎల్ నినో ప్రభావమే ప్రధాన కారణమని, ఇది దాని విచిత్రమైన లక్షణమని ఐఎండీ డైరెక్టర్ నీతా ని కే గోపాల్ తెలిపారు.

న్యూఢిల్లీ: ఆమె మాట్లాడుతూ, "వాతావ రణ శాఖ అంచనాల ప్రకారం ఈసారి రుతుపవనా ల తీరు ఆశాజనకంగా లేదు. కేరళతో పాటు దేశంలోని చాలా ప్రాంతాల్లో వర్షపాతం సాధా రణం కన్నా తక్కువగా ఉ ంటుంది" అని వివ రించారు. ముఖ్యంగా కేరళలో జూన్ నెలలో నూ వర్షపాతం తక్కువగానే ఉంటుందని ఆమె పేర్కొన్నారు. 'రుతుపవనాల ఆగమనం తర్వా త, జూన్ 10 ప్రాంతంలో కొన్ని మంచి వర్షా లు పడవచ్చు. కానీ తరువాయి 2 వ పేజీలో...

# పట్టణ పేదలకు 'పెద్దన్న' కానుక ఇందిరమ్మ ఇళ్లు!

మొదటి పేజీ తరువాయి

ఉంచి, ఇళ్లను 30-40 కిలోమీటర్ల దూరంలో నిర్మించే అనాలోచిత చర్యలకు తమ ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. బంజారాహిల్స్‌లో నిర్మించనున్న సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సభలో పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**ఏడాదిలోగా లక్ష ఇళ్లు.. గుమ్మం వద్దకే పథకాలు**

త్వరలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. ఏడాది తిరిగేలోగా ఈ లక్ష ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేస్తామని, ఆ తర్వాత మలి విడతలో మరో లక్ష ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడి గుమ్మం వద్దకే చేరేలా కృషి చేస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు.

**ప్రభుత్వ ఖర్చు లేకుండా.. కార్పొరేట్ స్థాయిలో భవనాలు**

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే తదితర శాఖలను ఒకేచోట చేర్చుతూ సమీకృత భవనాలను నిర్మిస్తున్నట్లు పొంగులేటి తెలిపారు. సంస్కరణల్లో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటుకు దీటుగా కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ ఖజానాపై ఒక్క రూపాయి భారం పడకుండా, రియల్ ఎస్టేట్ రంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు ఈ నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తున్నామని వెల్లడించారు. బంజారాహిల్స్‌లో 30 వేల చదరపు అడుగుల్లో ఫీనిక్స్ సంస్థ మరికొద్ది నెలల్లోనే ఈ భవనాన్ని నిర్మించి ప్రభుత్వానికి ఇస్తుందన్నారు.

**ఒకేచోట అన్ని సేవలు**

బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్సార్ నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులతో పాటు.. డీఐజీ కార్యాలయం, గోల్కొండ చిట్స్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయని, దీనివల్ల స్థానికులకు వ్యాపార, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి తెలిపారు. అలాగే,వందలాది సంవత్సరాలుగా ఇక్కడ నమాజ్ చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏడాదికి రెండుసార్లు ఆ అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ సునీల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

మొదటి పేజీ తరువాయి

విద్యుత్ అందించడమే దీని ప్రధాన లక్ష్యమన్నారు. విద్యుత్ వినియోగాన్ని దీనికి అనుసంధానం చేయడం వల్ల వ్యవస్థలో జవాబుదారీతనం పెరుగుతుందని వివరించారు. దీనిపై ప్రతిపక్షాలు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు.

**అప్పులు తీరుస్తున్నాం.. హరీశ్‌రావుకు కనిపించడం లేదా?**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులపై హరీశ్‌రావు చేస్తున్న విమర్శలకు సీఎం రేవంత్ ఘాటుగా బదులిచ్చారు. మా ప్రభుత్వం ఏడాదిలో రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. అంతకంటే ఎక్కువగా రూ.95 వేల కోట్ల పాత రుణాలను తీర్చింది. మేము తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు ఎందుకు మాట్లాడటం లేదు? అని ప్రశ్నించారు. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి రుణాలు చేయడానికి వీల్లేదని, తాము నియమ నిబంధనల ప్రకారమే రూ.54 వేల కోట్ల లోన్ తీసుకుంటామని ముందే స్పష్టం చేశామని గుర్తుచేశారు.

**హరీశ్ రావు ఢిల్లీకి ఎందుకు వెళ్లారు?**

హరీశ్‌రావు రాజకీయ ప్రస్థానంపై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని కేసీఆర్ మీద ఒట్టేసి హరీశ్‌రావు చెప్పగలరా? గతంలో ఆయన వైఎస్సార్ దగ్గరికి వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారు, ఎవరిని కలుస్తున్నారనే పూర్తి సమాచారం నా దగ్గర ఉంది. పార్టీ మీటింగ్‌ను సైతం వదిలేసి ఆయన ఢిల్లీకి ఎందుకు వెళ్లాల్సి వచ్చింది?" అని సీఎం నిలదీశారు. రాబోయే రోజుల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేయడం ఖాయమని సీఎం జోస్యం చెప్పారు.

**ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం**

రైతులు పండించే ప్రతి గింజను తమ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సీఎం పునరుద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ణయించి, పంటను సేకరించకపోవడం వల్లే ఈ పరిస్థితి వస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన ప్రతి గింజను కేంద్రం తీసుకోకపోతే.. బీజేపీ నేతల ఇళ్ల ముందు నిరసనలు చేపడతామని హెచ్చరించారు. హరీశ్ రావు డిమాండ్ చేసిన ధరకే బియ్యం అమ్ముతామని, సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలాగే, ఇంటర్ బోర్డులో గతంలో ప్రశ్నపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీ సంస్థేనని ఆరోపించారు.

**2034 వరకు నేనే ఉంటా..**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అబద్ధాల పునాదులపై రాజకీయం చేస్తున్నాయని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. తాను 2034 వరకు తెలంగాణ రాజకీయాల్లోనే ఉండి ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ విజయఢంకా మోగిస్తుందని, తమది ఎప్పటికీ 'సక్సెస్‌ఫుల్ కాంబినేషన్' అని ధీమా వ్యక్తం చేశారు. కాగా, అంతర్రాష్ట్ర జల వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెప్తున్నా.. తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై మాట్లాడటానికి మహారాష్ట్ర సీఎం తనకు కనీసం సమయం కూడా ఇవ్వడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు



# చెత్త నుంచి సంపద సృష్టించడమే ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

కొండవీడు ప్లాంట్ 1400 టన్నుల చెత్తను ప్రాసెస్ చేస్తూ 20 మెగావాట్ల విద్యుత్‌ను, విశాఖ ప్లాంట్ 15 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని డంపింగ్ యార్డు రహితంగా మార్చేందుకు ప్రతి 100 కిలోమీటర్లకు ఒక ప్లాంటు చొప్పున.. ఇప్పటికే పనులు ప్రారంభమైన కాకినాడతో పాటు నెల్లూరు, కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతిలలో త్వరలోనే మరో ఆరు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సుముఖంగా ఉ ందన్నారు. అలాగే పూలు, పండ్లు, ఆహార వ్యర్థాల నుండి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బయో మిథలైజేషన్ ప్లాంట్ల పైనా దృష్టి పెడతామన్నారు.

ఈ సందర్భంగా అంతర్జాతీయ, జాతీయ ఉ త్తమ విధానాలను ప్రస్తావిస్తూ.. 90 శాతం చెత్తను కాల్చి, 2.8 శాతం విద్యుత్ అవసరాలు తీర్చుకుంటూ పరిశుభ్రతలో అగ్రగామిగా ఉన్న సింగపూర్ విధానాన్ని, అలాగే దేశంలో వరుసగా స్వచ్ఛభారత్ అవార్డులు సాధిస్తున్న మధ్యప్రదేశ్ లోని ఇండోర్ మున్సిపల్ మోడల్‌ను రాష్ట్రంలో గ్రామీణ, అర్బన్ ప్రాంతాలకు ఆదర్శంగా తీసుకుంటామని పవన్ కళ్యాణ్ చెప్పారు. సింగపూర్ టాంజాంగ్ టెర్మినల్ తరహాలోనే విశాఖపట్నం పోర్టులో కూడా చెత్తను వేరు చేసే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా మొదలుపెట్టేలా ఆలోచిస్తామన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలను కాలుష్యరహితంగా నిర్వహించాలనే పట్టుదలతో ప్రభుత్వం ఉందని, ఇందులో భాగంగా నదిలోకి వ్యర్థాలు చేరకుండా జిందాల్ తరహా పద్ధతులను అమలు చేస్తామని వెల్లడించారు. పుష్కరాల పరిధిలోకి వచ్చే 268 పంచాయతీల అధికారులకు చెత్త నిర్వహణ మరియు నదిని అందంగా తీర్చిదిద్దడంపై ప్రత్యేక శిక్షణ ఇస్తామని స్పష్టం చేశారు.

ఈ తరహా ప్లాంట్ల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం వివరించారు. ఒక మెగావాట్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి రూ. 25 కోట్లు మేర ఖర్చు అవుతుందని, దీనికి సగటున 2.5 టన్నుల చెత్త, 4.5 టన్నుల స్టీమ్ అవసరమవుతాయని గణాంకాలను పేర్కొన్నారు. పంచాయతీల్లో చెత్త నిర్వహణకు సంబంధించి క్లస్టర్ల వారీగా అవగాహన కార్యక్రమాలను, వర్క్‌షాపులను విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్తను ఎలా వేరు చేయాలి, దాని ద్వారా పంచాయతీలు ఎలా ఆదాయం గడించాలి అనే విషయాలపై అవగాహన కల్పించి.. డంపింగ్ యార్డ్ లు లేని పంచాయతీలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనికోసం జిందాల్ ఆపరేషన్స్ హెడ్ శ్రీ ఎం.వి.చారి రూపొందించిన నివేదికపై త్వం



## "ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు"

విద్యారంగంలో ఆదర్శ ఉ పాధ్యాయుడిగా " ఇంతింతై వటుడింతై"అన్న చందంగా ప్రత్యేక ఉ పాధ్యాయుడి స్థాయి నుండి మొదలై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడి స్థాయి వరకు అంచెలంచెలుగా వివిధ పదోన్నతులు పొంది సుమారు 37 సంవత్సరాల సుదీర్ఘ సేవలు అందించి, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాలలోను ఖమ్మం, సిద్దిపేట జిల్లాలలో వివిధ పట్టణ ప్రాంతాలలోను విశిష్టంగా పనిచేసి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి జిల్లా ఉత్తమ ఉ పాధ్యాయుడు గా....ప్రశంసలు ,మండల ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా ప్రశంసలు పొందిన శ్రీ . కూరపాటి జగన్ మోహన్ రాజు గారు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాజీపూర్ మండలం అక్బర్ పేట భూంపల్లి మండలం సిద్దిపేట జిల్లా లో

సేవలందిస్తూ నేడు(31-05-2026) ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.మీ అంకితభావం, క్రమశిక్షణ, సేవా తపన మాకు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయం.

మీ శేష జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందాలతో, ప్రశాంతతతో నిండియుండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఇట్లు
భార్య, కూరపాటి వెంకటరామలక్ష్మి
కుమారులు
కూరపాటి పునీత్ ప్రశాంత్
కూరపాటి యశ్వంత్




సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాజీపూర్ లో సుమారు 3 సంవత్సరాలుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి ఈరోజు ఉద్యోగ విరమణ పొందుచున్న శ్రీ. కూరపాటి. జగన్ మోహన్ రాజు గారి నుండి "పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు' స్వీకరిస్తున్న శ్రీ. లగిశెట్టి. లక్ష్మీ నరసింహులు.. పాఠశాల గణిత సహాయకులు.

# గంటన్నరలోనే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**మండుటెండల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం**

**జూన్ 2న పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు**

**అతిథులు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలు**

హైదరాబాద్, మే 30: రాష్ట్రంలో ఎండలు మండిపోతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయం పూటనే నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జూన్ 2న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న ఈ వేడుకలను ఉదయం 8.30 గంటలకే ప్రారంభించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఉదయం 8.30 గంటలకు జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలను, ఇతర అధికారిక కార్యక్రమాలతో సహా కేవలం గంటన్నర వ్యవధిలోనే పూర్తి చేయాలని సీఎం అధికారులకు సూచించారు.

## 3న డీకే ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

సందర్శించి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌ను కలిసిన అనంతరం ఆయన స్వామీజీతో భేటీ అయినట్లు సమాచారం. మరోవైపు, కాంగ్రెస్ శాసనసభాపక్ష నేతగా డీకే శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిద్ధరామయ్య సీఎల్పీ నేతగా (తదుపరి సీఎంగా) డీకేఎస్ పేరును ప్రతిపాదించగా, కాంగ్రెస్ సభ్యులు బలపరిచారు.

## 3న డీకే ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

నిపుణులు గురూజీ ఆరాధ్య స్వయంగా ఈ ముహూర్తాన్ని నిర్ణయించినట్లు శనివారం ప్రకటించారు. శివకుమార్ నివాసం వద్ద మీడియాతో మాట్లాడిన గురూజీ ఆరాధ్య, జూన్ 3 బుధవారం రోజు వృశ్చిక లగ్నంలో ప్రమాణ స్వీకారానికి శుభప్రదంగా ఉ ంటుందని తెలిపారు. వాస్తవానికి జూన్ 5వ తేదీని పరిశీలించినా, ఆ రోజు ఓ ముఖ్యమైన వ్యక్తి అందుబాటులో ఉండరన్న కారణంతో జూన్ 3ని ఖరారు చేసినట్లు ఆయన వివరించారు. శివకుమార్ జాతకానికి సంబంధించిన జ్యోతిష్యపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ బెంగళూరులోని అజ్జయ్య మఠాన్ని సందర్శించి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌ను కలిసిన అనంతరం ఆయన స్వామీజీతో భేటీ అయినట్లు సమాచారం. మరోవైపు, కాంగ్రెస్ శాసనసభాపక్ష నేతగా డీకే శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిద్ధరామయ్య సీఎల్పీ నేతగా (తదుపరి సీఎంగా) డీకేఎస్ పేరును ప్రతిపాదించగా, కాంగ్రెస్ సభ్యులు బలపరిచారు.

# శ్వేత సంపాదకీయం

**ఆదివారం 31-5-2026**

## జనాభా కాదు..మౌళిక వసతులు ఆలోచించండి !

దేశంలో ప్రస్తుతం ఉన్న జనాభాకే సరైన మౌళిక సదుపయాలు లేవు. విద్య,వైద్యం అందించే స్థితిలో ప్రభుత్వాలు లేవు. అలాగే నిత్యావసరాలు అందడం లేదు. ఉ ండడానికి ఇల్లు లేదు. దేశంలో అత్యధిక జనాభాకు కనీస గూడు కూడా కరువే. ఘనత వహించిన పాలకుల తీరు కారణంగా ప్రజలు నానా అగచాట్లు పడుతున్నా పాలకులకు పట్టింపు లేదు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా, వాటిని సకాలంలో సేకరించే యంత్రాంగం లేదు. ఉన్న జనాభాను పనులకు ఉపయోగించుకునే తెలివి లేకుండా పోయింది. ఇదంతా కూడా కేవలం వ్యవస్థాగత లోపంతో పాటు, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం, పరిపాలనానుభం లేకపోవడం ప్రధాన కారణంగా చూడాలి. ఇలాంటి సమయంలో ఈ మధ్య ఎపి సిఎం చంద్రబాబు పిల్లలను కనండి.. డబ్బులు పడేస్తాను అంటూ ప్రచారంతో ఊదరగొడుతున్నారు. తను ఒక్క కొడుకునే కన్నాడు. తన కొడుకు లోకేశ్ కూడా ఒక్క పిల్లాడిని కని మిన్నకున్నారు. చంద్రబాబు పిలుపు ఇంటికి పనికిరాదా అన్నది చెప్పాలి. కనీస మౌళిక వసతులు కల్పించేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారా అన్నది చెప్పాలి. ఇవేవీ కల్పించ కుండా పిల్లలను కని పడేసతే వారికి తిండి,బట్ట, చదువుసంధ్యా, వైద్యం ఎవరు అందిస్తారో చెప్పాలి. ఇందుకు గ్యారెంటీ ఇవ్వగలరా అన్నది చెప్పాలి. ఇప్పుడున్న పిల్లలకు ఈ రకమైన వసతులు కల్పించడానికి ఏం చేస్తున్నారో చంద్రబాబుతో సహా పాలకులంతా ప్రకటించాలి. దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకుని వెళ్లే బదులు ఇలా తిరోగమనం వైపు తీసుకుని వెళ్లే యత్నంలో రాజకీయ కోణం తప్ప మరోటి లేదు. జనాభా నియంత్రణ లేకపోవడంతో దేశంపై ఎంతగా భారం పడుఉతందో చెప్పడం లేదు. ప్రజలు త్యాగాలు చేస్తుంటే... నాయకులు భోగాలు అనుభవిస్తున్నారు. కేవలం సీట్లు పెంచుకోవడం అన్న ధ్యాస తప్ప మరోటి లేదు. జనాభా పెరిగితే రేపటి అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లలో కోత ఉండదన్న దురుద్దేశం ఇందులో దాగి ఉందనడంలో సందేహం లేదు.

దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల రేటు గణనీయంగా తగ్గిన కారణంగా నియోజక వర్గాల పునర్విభజన జరిగితే, నష్టపోతాం కనుక జనాభాను పెంచాల్సి ఉందని,అందుకు మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలని చంద్రబాబు నాయుడు సెలవిచ్చారు. ఎక్కడకు వెళ్లినా , కార్యక్రమం ఏదైనా జనాభా పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చబుతున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కనే మహిళలకు, పిల్లలకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటించారు. మూడవ సంతానానికి రూ.30 వేలు, నాల్గవ సంతానానికి రూ.40 వేలు నగదు సహాయం చేస్తామని, ఆర్థికాభివృద్ధి బాగుంటే మరింత ఎక్కువ ఇవ్వడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. అసలు ఈ పిల్లలను కనడానికి కనీసం ఆస్పత్రి సౌకర్యాలు లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. ముందుగా ఆయా గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా రావడం లేదు. ఎవరి ప్రయోజనాల కోసం మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలో చెప్పాలి. పిల్లను కనడం వల్ల వచ్చే సౌలభ్యం ఏమిటో చెప్పాలి. ఈ ప్రోత్సాహకాలు ప్రకటించడం ద్వారా గ్రామీణ మహిళల కుటుంబాల్లో డబ్బు కోసం ఒత్తిడి పెరుగుతోంది. ఈ విషయం చంద్రబాబు గ్రహించినట్లు లేదు.ప్రోత్సాహకాలు మాత్రమే మహిళలు ఆరోగ్యంగా, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి, పిల్లలు సురక్షితమైన వాతావరణంలో పెరగడానికి అవకాశాలు కల్పిస్తాయని భరోసా ఇవ్వగలరా అన్నది చెప్పాలి. కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రామికులను సరఫరా చేయడానికి, మహిళలను ఇంటికి పరిమితం చేయడానికి మాత్రమే ఇది ఉపయోగ పడుతుంది. దేశ జనాభా ఇప్పటికే విపరీతంగా పెరిగింది. బాల్యం అంతా వెట్టిలో సాగుతోంది. జనాభా పెరుగుదల దేశంలో అసమానతలను పెంచింది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అభద్రత, హింస, అత్యాచారాలు, అశాంతి పెరిగినట్లుగా అన్ని గణాంకాలు, నివేదికలు తెలియచేస్తున్నాయి. మహిళల విద్య, ఉపాధి, పౌష్టికతకు సంబంధించిన అంశాలలో వెనకబడుతున్నాం. ఇటువంటి దుర్భర పరిస్థితులలో ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని సూచించడం ద్వారా గ్రామీణ కుటుంబాల్లో భారం మోపడం తప్ప మరోటి కాదు.

పిల్లను కనడానికి సరైన ఆస్పత్రులు లేవు. పెంచడానికి సరైన భద్రత లేదు. పెంచిన తరవాత చదివించేం దుకు సరైన పాఠశాలలు లేవు. వారిని సమర్థులైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అనువైన వాతావరణం లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే మహిళలు పిల్లల్ని కనే క్రమంలో శారీరక, మానసిక మార్పులు, ఒత్తిళ్లకు లోనుకావాల్సి ఉంటుంది. వాటిని అధిగమించడానికి అవసరమైన వైద్యం ఎక్కువ శాతం మహిళలకు అందుబాటులో లేదు. మరీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన మహిళలకు ఇలాంటి సమస్య ఎక్కువ. డోలీ లేకుండా గర్భిణిని తరలించే సౌకర్యం కల్పించని పాలకులు ఇఇ గుర్తుకు రావడం లేదు. సమాజంలో మార్పులు వస్తున్నా, ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగినా ఇంకా మహిళలు అణచివేతకు గురవుతున్నారు. 21 ఏళ్లు నిండినప్పటి నుంచి మహిళల మీదపెళ్లి ఒత్తడి పెరుగుతంది. పెళ్లి అయితే పిల్లలను కనమని ఒత్తిడి కుటుంబ సభ్యుల నుంచి ఉంటుంది. ఇక ప్రోత్సాహకాలు ఇస్తున్నారంటే ఆ ఒత్తిడి మరింత తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే చాలా మంది మహిళలు కెరీర్, కుటుంబం రెండింటిని బ్యాలెన్స్ చేసుకోవడంలో అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారు. వెనకటికి లాగా ఉమ్మడి కుటుంబాలు లేవు. నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు అందరికీ అందుబాటులో ప్రభుత్వ అజమాయిషీలో తీసుకుని రావడంపై ముందుగా పాలకలు దృష్టి సారించాలి. ఇస్తామన్న ప్రోత్సాహక డబ్బు ఇందుకోసం వెచ్చించాలి. అందరూ ఉపాధిని హక్కుగా పొందగలిగేలా పరిస్తితిని సృష్టించాలి. స్కూళ్లతో పాటు ఆటస్థలాలు, పార్కులు, సాంస్కృతిక వికాసం కోసం లైబ్రరీలు, పాటలు, డాన్సులు నేర్పే సంస్థలను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. అప్పుడు జనాభా నియంత్రణను ఎవ్వరు కూడా పాటించరు.

## కూటమిని విడగొట్టేందుకే పవన్‌పై కుట్రలు



**ఏపీ ప్రగతిని చూసి ఓర్వలేకే నీచ రాజకీయాలు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ వ్యాఖ్యలు**

భీమవరం, మే 30: ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని తెలంగాణలో జరుగుతున్న ఆందోళనలు, హెచ్చరికల వెనుక పెద్ద రాజకీయ కుట్ర దాగి ఉందని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రానికి చెందిన కొందరు నేతలు చేస్తున్న బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో తెలంగాణలో తాజా పరిణామాలపై ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. పవన్ కళ్యాణ్‌పై జరుగుతున్న దాడిని, అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.

**కూటమి పటిష్టతను దెబ్బతీసే ప్లాన్**

ఏపీలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం అద్భుత ప్రగతి సాధిస్తోందని, దీనిని చూసి ఓర్వలేకే కొందరు కుట్రదారులు కంటగింపుతో వ్యవహరిస్తున్నారని మాధవ్ మండిపడ్డారు. అత్యంత పటిష్టంగా ఉన్న కూటమిని ఎలాగైనా విడగొట్టాలనే పక్కా ప్రణాళికతోనే తెలంగాణ వేదికగా ఈ నీచ రాజకీయాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా, ఎక్కడికైనా స్వేచ్ఛగా పర్యటించవచ్చని.. అలాంటప్పుడు పర్యటనలను అడ్డుకుంటామనడం అసంబద్ధమన్నారు. ఒక రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా ఉన్న ఉన్నత స్థాయి వ్యక్తి చిత్రపటాన్ని అవమానించడం అత్యంత హేయమైన చర్య అని ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించుకోవాలి**

ఇప్పటికే సమసిపోయిన ఒక వివాదాన్ని కావాలనే మళ్లీ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి దిగజారుడు సంస్కృతి శ్రేయస్కరం కాదని మాధవ్ హితవు పలికారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అక్కడి నేతలు కూడా ఈ తరహా పరిణామాలపై పునరాలోచించుకోవాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో ఇవి వారికే తీవ్ర నష్టం కలిగిస్తాయని హెచ్చరించారు. రెండు రాష్ట్రాల సమాన ప్రగతిని కాంక్షించేది కేవలం బీజేపీ, కూటమి ప్రభుత్వాలు మాత్రమేనని గుర్తుచేసిన మాధవ్.. తెలంగాణ నేతలు ఇప్పటికైనా అసంబద్ధ ప్రేలాపనలు మానుకోవాలని మాధవ్ హితవు పలికారు.



## దేశంలో భారీ ఉగ్ర కుట్ర భగ్నం

**తొమ్మిది మంది అంతర్జాతీయ ఉగ్రవాదుల అరెస్ట్!.. భారీగా ఆయుధాలు స్వాధీనం**

**ఢిల్లీ, ముంబయి నగరాల్లో దాడులకు కుట్ర పాక్ ఐఎస్ఐ, దావూద్ ఇబ్రహీంతో సంబంధాలు**

న్యూఢిల్లీ, మే 30: భారత రాజధాని ఢిల్లీలో పోలీసులు అత్యంత అప్రమత్తతతో వ్యవహరించి దేశాన్ని వణికించే ఒక భారీ ఉగ్రవాద కుట్రను విజయవంతంగా భగ్నం చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఢిల్లీ, ముంబయి వంటి మెట్రో నగరాలతో పాటు పలు కీలక ప్రాంతాలలో భారీ ఎత్తున పేలుళ్లు, దాడులకు పాల్పడేందుకు వ్యూహం రచించిన తొమ్మిది మంది అనుమానిత ఉగ్రవాదులను ప్రత్యేక బృందాలు అరెస్టు చేసినట్లు పోలీస్ ఉన్నతాధికారులు శనివారం అధికారికంగా వెల్లడించారు. అరెస్టు అయిన ఈ ముఠాకు పాకిస్థాన్‌కు చెందిన కుఖ్యాత్ నిఘా సంస్థ ఐఎస్ఐతో పాటు, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం గ్యాంగ్‌తో నమ్మశక్యం కాని రీతిలో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయనే బలమైన ఆరోపణలు వెల్లువెత్తాయి.

**భారీగా ఆయుధాలు రికవరీ**

పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పట్టుబడిన ఈ తొమ్మిది మంది నిందితులలో ఢిల్లీ, ముంబయి, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన స్థానికులతో పాటు అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌కు చెందిన విదేశీయులు కూడా ఉన్నట్లు ఢిల్లీ పోలీసులు నిర్ధారించారు. నిందితులను అదుపులోకి తీసుకున్న సమయంలో వారి రహస్య స్థావరాల నుండి భారీ మొత్తంలో అత్యాధునిక ఆయుధాలు, పేలుడు పదార్థాలను రక్షణ దళాలు స్వాధీనం చేసుకున్నాయి.

**పాక్ ఐఎస్ఐ ప్రత్యేక శిక్షణ**

భారతదేశంలో శాంతిభద్రతలను క్షీణింపజేయడమే లక్ష్యంగా ఈ ఉగ్రవాద మాడ్యూల్‌కు పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ప్రత్యేకంగా సైనిక తరహా శిక్షణ ఇచ్చినట్లు పోలీసు వర్గాలు స్పష్టం చేశాయి. దేశంలోని అత్యంత కీలకమైన ప్రభుత్వ భవనాలు, వీఐపీల నివాసాలు మరియు భద్రతా సిబ్బందే లక్ష్యంగా దారుణమైన దాడులకు తెగబడేలా ఐఎస్ఐ హ్యాండ్లర్లు వీరికి బాధ్యతలను అప్పగించినట్లు దర్యాప్తులో తేలింది. సమయానికి ఢిల్లీ పోలీసుల ఇంటెలిజెన్స్ వింగ్ ఈ కుట్రను పసిగట్టడంతో దేశంలో జరగబోయే ఒక మహా విధ్వంసం తృటిలో తప్పినట్లయింది. ప్రస్తుతం పోలీసులు నిందితులను రహస్య ప్రాంతంలో ఉంచి, వీరి వెనుక దేశీయంగా స్లీపర్ సెల్స్ ఏవైనా ఉన్నాయా అనే కోణంలో ముమ్మరంగా విచారిస్తున్నారు.

## అందుకే 'బంద్' పెట్టిండ్రు

హైదరాబాద్, మే 30 (ఈవార్తలు): తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత రాజుకున్నాయి. ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శల జడివాన కురిపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలను గుర్తుచేస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని గతంలో కేసీఆర్ చెబితే.. 'మేమేమన్నా దీవానాగాళ్లమా.. మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు. మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు. మరి ఇప్పుడు నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు తాను తిట్టిన తిట్ల కంటే ఎక్కువగా కాంగ్రెస్ నేతలను తిడుతున్నారని, ఎక్కడైనా దొరికితే తన్నేలా ఉన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వడ్లు కొనడం లేదని, యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు కష్టపడి పంట పండిద్దామంటే అటు రైతుబంధు వేయడం లేదని, ఇటు కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, గ్రామాల్లో రైతులు చెప్పలేని గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన జిల్లాల ప్రజలంతా ఇవాళ తిరుగుబాటు మూడ్‌లో ఉ న్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు తరిమికొడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

## బంగారానికి తగ్గుతున్న డిమాండ్

**మరోమారు స్వల్పంగా తగ్గిన ధరలు**

ముంబయి,మే30(ఆర్ఎన్ఎ): దేశంలో బంగారానికి డిమాండ్ భారీగా పడిపోయింది. పసిడి విక్రయాలు 70 శాతం తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,640 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,44,500 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,18,230 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. శనివారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ. 600.. 22 క్యారెట్ల బంగారంపై రూ. 550 .. 18 క్యారెట్ల బంగారంపై రూ. 450 తగ్గింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,040 రూపాయల వద్ద.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,43,950 రూపాయల వద్ద.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,17,780 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.



# బైక్ కోసం భార్యను కడతేర్చాడు..

**అత్తింటివారు ద్విచక్ర వాహనం కొని ఇవ్వకపోవడంతో భార్య హత్య**

**అనంతరం భయంతో ఆత్మహత్యకు పాల్పడిన అంజయ్య**

**వివాహమైన 11 నెలలకే దంపతులద్దరు బలి**

**సంగారెడ్డి జిల్లా మారేపల్లిలో దారుణం**

సంగారెడ్డి, మే 30: ద్విచక్ర వాహనం కొనివ్వలేదన్న కోపంతో కట్టుకున్న భార్యనే కడతేర్చాడో కిరాతక భర్త. ఆ తర్వాత తాను చేసిన నేరానికి ఎక్కడ జైలు పాలుకావాల్సి వస్తుందోనన్న భయంతో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన సంగారెడ్డి జిల్లా కొండపూర్ మండలం మారేపల్లిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. కొండపూర్ మండలం మారేపల్లికి చెందిన దాసరి అంజయ్య (25), నారాయణఖేడ్ మండలం సంజీవ్‌రావుపేటకు చెందిన యాదమ్మ (20)లకు 11 నెలల క్రితం వివాహమైంది. పెళ్లి అనంతరం అంజయ్య మారేపల్లి శివారులోని ఓ మామిడి తోటను కౌలుకు తీసుకున్నాడు. భార్యతో కలిసి అక్కడే నివాసం ఉంటూ పండ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే, కొంతకాలంగా మద్యానికి బానిసైన అంజయ్య.. అత్తింటి వారు తనకు బైక్ కొనివ్వాలని డిమాండ్ చేస్తూ భార్య యాదమ్మతో తరచూ గొడవలకు దిగేవాడు.

**క్షణికావేశంలో దారుణం..**

శుక్రవారం ఉదయం అంజయ్య తల్లి మామిడి పండ్లు అమ్మేందుకు సదాశివపేటకు వెళ్లింది. ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరే ఉన్న సమయంలో బైక్ విషయమై వారి మధ్య మళ్లీ వాగ్వాదం జరిగింది. మాటామాటా పెరిగి క్షణికావేశానికి లోనైన అంజయ్య.. గదిలో ఉన్న చున్నీతో యాదమ్మ మెడకు ఉరి బిగించి దారుణంగా హత్య చేశాడు. భార్య విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి అతనికి భయం పట్టుకుంది. పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపుతారన్న ఆందోళనతో.. ఘటనా స్థలానికి సమీపంలోనే ఉన్న ఓ మామిడి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. వివాహమైన ఏడాది తిరగకముందే బైక్ రూపంలో వచ్చిన గొడవ ఇద్దరి ప్రాణాలు బలిగొనడంతో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.



# రాజస్థాన్‌ను వణికించిన భీకర ఇసుక తుపాను

**ఐదు రోజులు అలర్ట్ ప్రకటించిన వాతావరణ కేంద్రం**

జైపూర్, మే 30: రాజస్థాన్ రాష్ట్రంలో ప్రకృతి ఒక్కసారిగా రౌద్రరూపం దాల్చింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం మధ్యాహ్నం సంభవించిన భీకర ఇసుక తుపాను స్థానిక ప్రజలను హడలెత్తించింది. ముఖ్యంగా చురు, శ్రీగంగానగర్, బికనీర్, సీకర్ తదితర ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో గంటకు భారీ వేగంతో వీచిన భీకర గాలులు తీవ్ర బీభత్సాన్ని సృష్టించాయి. ఆకాశమంతా దట్టమైన మేఘాల రూపంలో భారీ ఎత్తున ఇసుక ఆవరించడంతో, పగటి పూటే ఒక్కసారిగా చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. ఊహించని ఈ ప్రకృతి పరిణామంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతూ ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

**వీడియోలు వైరల్ -- వెనువెంటనే భారీ వర్షం**

శనివారం మధ్యాహ్నం ఆకాశాన్ని భారీ ఇసుక గోడలు కమ్మేస్తున్నట్లుగా వచ్చిన ఈ దట్టమైన ఇసుక తుపానుకు సంబంధించిన భయానక వీడియోలు, విజువల్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్‌గా మారాయి. కంటిచూపు ఆనని రీతిలో ఇసుక పొరలు కమ్మేయడంతో రహదారులపై వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. అయితే, ఈ ఇసుక తుపాను బీభత్సం సృష్టించిన కొద్దిసేపటికే.. ఆయా ప్రాంతాల్లో వాతావరణం చల్లబడి భారీ వర్షం ముంచెత్తింది.

**మరో 5 రోజులు ఈదురుగాలులు, వర్షాలు!**

రాజస్థాన్ రాష్ట్రంలో ఈ తరహా విచిత్ర వాతావరణ పరిస్థితులు మరో నాలుగైదు రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగే అవకాశం ఉందని జైపూర్‌లోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. జైపూర్, అజ్మేర్, బికనీర్, కోటా, జోధ్‌పూర్ మరియు ఉదయ్‌పూర్ డివిజన్లలో వాతావరణం అత్యంత అస్థిరంగా మారనుంది. రాబోయే రోజుల్లో ఆయా ప్రాంతాలలో గంటకు 60 నుండి 70 కిలోమీటర్ల వేగంతో అత్యంత బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బలమైన ఈదురుగాలులతో పాటు పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, తుపాను సమయాల్లో సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

# గ్రీన్‌కార్డ్ నిబంధనలపై అమెరికా యూటర్న్

**దరఖాస్తు సమయంలో వలసదారులు దేశం విడిచి వెళ్లక్కర్లేదు!**

**మే 21 నాటి ప్రకటనపై హోమ్‌లాండ్ సెక్యూరిటీ కీలక వివరణ**

**అమెరికాలోనే ఉంటూ ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం**

**తుది నిర్ణయం ఇమిగ్రేషన్ అధికారులదేనని వెల్లడి**

గ్లోబల్ డెస్క్, మే30: అమెరికాలో గ్రీన్‌కార్డ్ నిబంధనల విషయంలో నెలకొన్న తీవ్ర గందరగోళానికి తెరదించుతూ అగ్రరాజ్యం కీలక వివరణ ఇచ్చింది. గ్రీన్‌కార్డ్ దరఖాస్తు ప్రక్రియ పరిశీలనలో ఉన్న సమయంలో వలసదారులు ఎవరూ అమెరికాను విడిచి వెళ్లాల్సిన అవసరం లేదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ తాజాగా స్పష్టం చేసింది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వివరాలను వెల్లడించాయి.

తాత్కాలిక వలసదారులు తమ గ్రీన్‌కార్డ్ దరఖాస్తులను సమర్పించడానికి కచ్చితంగా స్వదేశానికి వెళ్లాల్సి ఉంటుందంటూ అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మే 21న చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా ఉన్న వలసదారుల్లో, ముఖ్యంగా ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు, అయోమయానికి దారితీసింది. ఈ నేపథ్యంలో డీహెచ్‌ఎస్ రంగంలోకి దిగి తాజా ప్రకటనతో ఆ గందరగోళాన్ని పటాపంచలు చేసింది.

**పాత నిబంధనే.. అధికారుల విచక్షణాధికారం!**

ఈ వ్యవహారంపై డీహెచ్‌ఎస్ స్పందిస్తూ.. మే 21న విడుదల చేసిన మార్గదర్శకాలు ఇదేమీ పెద్ద విస్తృతస్థాయి విధాన మార్పు కాదని స్పష్టం చేసింది. ఒక దరఖాస్తుదారుడు తన గ్రీన్‌కార్డు ప్రక్రియను అమెరికాలోనే ఉండి పూర్తిచేయాలా? లేదా స్వదేశానికి వెళ్లాలా? అన్నదానిని పూర్తిగా సదరు ఇమిగ్రేషన్ అధికారి విచక్షణాధికారం ఆధారంగానే నిర్ణయిస్తారని తెలిపింది. ఇది అమెరికా ఇమిగ్రేషన్‌లో ఎప్పటినుంచో అమల్లో ఉన్న నిబంధన మాత్రమేనని పేర్కొంది. క్షేత్రస్థాయిలోని




ఇమిగ్రేషన్ అధికారులకు ఆయా విచక్షణాధికారాలను మరోసారి గుర్తుచేయడమే మే 21 నాటి మార్గదర్శకాల ముఖ్య ఉద్దేశమని వివరించింది. శాశ్వత నివాసం కోరుతూ దరఖాస్తు చేసుకున్న వలసదారుల అప్లికేషన్ల పరిశీలన జరుగుతున్న సమయంలో కూడా వారు యథావిధిగా యూఎస్‌లో ఉండేందుకు చట్టబద్ధమైన అనుమతి ఉంటుందని డీహెచ్‌ఎస్ గట్టి హామీ ఇచ్చింది.

**వీసా ఓవర్‌స్టేలపై డేగకన్ను**

అయితే, గ్రీన్‌కార్డ్ ప్రక్రియ సజావుగానే సాగినప్పటికీ.. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అమెరికాలో అక్రమంగా కొనసాగడం మరియు ఇమిగ్రేషన్‌కు సంబంధించిన ఇతర చట్టపరమైన ఆందోళనలను మాత్రం తాము ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటామని డీహెచ్‌ఎస్ సూచనప్రాయంగా వెల్లడించింది. అగ్రరాజ్య సంస్థ డీహెచ్‌ఎస్ ఈ నిబంధనలపై సుదీర్ఘ వివరణ ఇచ్చినప్పటికీ, వలసదారులలో సంపూర్ణమైన స్పష్టత రాలేదనే చెప్పాలి. ఎటువంటి ప్రత్యేక లేదా అసాధారణ పరిస్థితులు ఎదురైనప్పుడు గ్రీన్‌కార్డు దరఖాస్తుదారులు యూఎస్‌ను విడిచి తమ స్వదేశానికి వెళ్లాల్సి వస్తుందనే నిర్దిష్టమైన కారణాలపై అమెరికా యంత్రాంగం క్లారిటీ ఇవ్వలేదు. దీంతో ఈ కొత్త మార్గదర్శకాలపై వలసదారులలో, న్యాయ నిపుణులలో ఇంకా పలు సందేహాలు, ప్రశ్నలు మిగిలే ఉన్నాయి.



# విజయవాడ అంటేనే విద్యలవాడ: ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ (తూర్పు), మే 30: విజయవాడ అంటేనే విద్యలవాడ అని, ఉమ్మడి రాష్ట్రంలోనే ఐటీ, మెడికల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కొనియాడారు. లబ్బీపేట ఎస్.ఎస్. కన్వెన్షన్ హాల్ నందు క్యాబ్ నిర్వహించిన ఎడ్యుకేషనల్ ఎక్స్పోను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ యూనివర్సిటీల స్టాల్స్‌ను పరిశీలించిన అనంతరం ఎంపీ చిన్ని మాట్లాడుతూ.. దేశానికి కేవలం ఎంటర్‌ప్రెన్యూర్లు మాత్రమే కాదని, ఆంధ్రప్రెన్యూర్లు రావాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచన అని స్పష్టం చేశారు. అందుకోసమే కూటమి ప్రభుత్వం 'వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే నూతన విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. కేఎల్ యూనివర్సిటీకి చెందిన ఒక మెకానికల్ విద్యార్థికి ఏకంగా రూ.88 లక్షల వార్షిక ప్యాకేజీ లభించడం రాష్ట్రానికే గర్వకారణమని, విద్యార్థులు గందరగోళానికి గురికాకుండా ఇటువంటి సువర్ణావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న జీవనశైలి, సాంకేతికతకు అనుగుణంగా యూనివర్సిటీలు కొత్త కోర్సులతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎంపీ కేశినేని చిన్ని సూచించారు. ఉపాధి కల్పనలో ఏపీని నంబర్‌వన్‌గా నిలపడమే చంద్రబాబు, లోకేష్‌ల లక్ష్యమని.. త్వరలోనే విశాఖపట్నం గూగుల్ ఏఐ డేటా సెంటర్ హబ్‌గా మారబోతుందన్నారు. క్వాంటం కంప్యూటింగ్, ఏఐ, రోబోటిక్స్ వంటి కోర్సులపై విద్యాసంస్థలు ప్రత్యేక దృష్టి సారించాలని, రాష్ట్రంలో రతన్ టాటా పేరుతో 5 ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. విద్యతో పాటు క్రీడలకూ అంతే ప్రాధాన్యం ఉందని, త్వరలోనే ఏపీకి 'స్పోర్ట్స్ యూనివర్సిటీ' రాబోతోందని ప్రకటించారు. మెరుగైన సమాజం కోసం విద్యార్థులకు దిశానిర్దేశం చేసేలా ఈ ఎడ్యుకేషనల్ ఎక్స్పోను ఏర్పాటు చేసిన క్యాబ్ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత యూనివర్సిటీల చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాబ్ ప్రతినిధులు, వివిధ విద్యాసంస్థల అధినేతలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొండా ఉమ చొరవతో జీవో 306 అమలు

## వేలాది కుటుంబాల ఇళ్ల కల సాకారం



విజయవాడ, మే 30: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఎన్నో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వేలాది కుటుంబాల చిరకాల స్వప్నమైన ఇంటి యాజమాన్య హక్కులను సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. శనివారం ఉదయం సింగ్‌నగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో విడుదలైన జీవో నెం.306 ద్వారా అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇంటి రిజిస్ట్రేషన్ల మార్గం సుగమమైందన్నారు. చట్టబద్ధమైన పత్రాలు లేక దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, ఈ సమస్యను సీఎం చంద్రబాబు, రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, అసెంబ్లీలోనూ ప్రస్తావించి ఈ జీవో సాధించామన్నారు. దీని ద్వారా బీ-ఫామ్ పట్టా కలిగి పదేళ్లకు పైగా నివాసం ఉంటున్న వారికి, గత ప్రభుత్వ కాలంలో ఋణ బాండ్లు కలిగిన వారికి కూడా ఇళ్లపై చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించబడిందని వివరించారు. ఈ నిర్ణయం వల్ల నియోజకవర్గంలోని దేవినేని గాంధీపురం, పసుపుతోట, వీవీ నరసరాజు రోడ్డు, నేతాజీ నగర్, కాకాని నగర్, తుంగం రాములు స్ట్రీట్, గిరిపురం, కస్తూరిబాయిపేట, అంబేద్కర్ కాలనీ, సుందరయ్య నగర్, బసవతారక నగర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత, ఆస్తి హక్కులు చేకూరుతాయని ఎమ్మెల్యే బొండా ఉమ పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత బ్యాంకు రుణాలు పొందడం, వారసత్వ బదిలీలు సులభతరం అవుతాయన్నారు. వాటర్ బాడీ, ఇరిగేషన్ కేటగిరీల కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఉన్న సాంకేతిక సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, వాటికి ప్రత్యేక పరిష్కారం చూపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అర్హులైన ఒక్క కుటుంబం కూడా నష్టపోకుండా అవసరమైన చోట ప్రత్యేక జీవోలు వచ్చేలా ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేస్తున్నామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ ని నిలబెట్టుకోవడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఏపీసీఆర్డీఏ బిల్డింగ్ ట్రైబ్యునల్‌కు గ్రీన్ సిగ్నల్

**అమరావతి ఎకనామిక్ రీజియన్ ఆర్ఎఫ్ పీకి అంగీకారం**

**సీఆర్డీఏకు అగ్నిమాపక విభాగం.. అమరావతి అర్బన్ మొబిలిటీపై దృష్టి**

**హైకోర్టు భవనాల వద్ద రూ.547 కోట్లతో మౌలికసదుపాయాలు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 61వ సీఆర్డీఏ అథారిటీ**

**18 అంశాలపై చర్చించి ఆమోదం తెలిపిన సీఆర్డీఏ అథారిటీ**

అమరావతి, మే 30: అమరావతి రాజధాని లో భవిష్యత్ నగర నిర్మాణానికి అనుగుణంగా అర్బన్ మొబిలిటీ ప్లానింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 61వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. సీఆర్డీఏ ప్రతిపాదించిన 18 అంశాలపై అథారిటీ సమావేశంలో చర్చించి ఆమోదాన్ని తెలియచే శారు. రూ.547.07 కోట్ల వ్యయంతో హైకో ర్టు భవనాలకు సంబంధించిన వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. పీపీపీ ప్రాతిపదికన డిజైన్ బిల్డ్

ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో అమరావతిలో పర్యాటకానికి ప్రోత్సాహం అందించేలా జెయింట్ అబ్జర్వేషన్ వీల్ ను నిర్మించేందుకు అథారిటీ అంగీకారం తెలిపింది. ఎల్పీఎస్ లేఅవుట్లలో వీధిపోట్లు ఉంటే ప్లాట్లలో ఏటీఎంలు, కియోస్క్ లు లాంటి వివిధ మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ను పీపీపీ లేదా జాయింట్ వెంచర్ విధానంలో కల్పించేందుకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. అలాగే నెగోషియబుల్ సెటిల్మెంట్ పాలసీలో భాగంగా అనువుగాలేని ప్లాట్లకు గ్రామకంఠంలో 5 సెంట్ల వరకూ కేటాయించేందుకు అథారిటీ అంగీకారాన్ని తెలిపింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు మార్గదర్శకాలకు అనుగుణంగా రాజధాని పరిధిలో దిగువ, మధ్యతరగతి ప్రజల నివాసానికి అనుగుణంగా గృహ సముదాయాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అమరావతి ప్రాంతంలో భవనాలు, అక్రమ నిర్మాణాల వివాదాల పరిష్కారం కోసం ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటుకు కూడా అథారిటీ ఆమోదాన్ని తెలిపింది. వివాదాలను పరిష్కరించుకునేలా అమరావతిలో ఓ మీడియేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అమరావతి రాజధానిలో ఫైర్ వింగ్ ఏర్పాటు చేసుకుని ఎన్ఓసీలను జారీ చేసేందుకు సొంత అగ్నిమాపక నియంత్రణా వ్యవస్థ ఏర్పాటుకు కూడా అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రాజధాని ప్రాంతంలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ ఏర్పాటుకు సంబంధించి టాబ్రీడ్ ఒప్పందాన్ని రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలిచేందుకు అథారిటీ ఆమోదాన్ని తెలియ చేసింది. ఎల్పీఎస్ లేఅవుట్లలోని 495 మంది రైతుల కొత్త అలాట్మెంట్ కోడ్ లు మారటంతో వారికి రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపునకు అథారిటీ అంగీకారం తెలియచేసింది.

**అమరావతి ఎకనామిక్ రీజియన్‌కు ఆర్ ఎఫ్ పీ**

9 జిల్లాలకు విస్తరించిన అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి సంబంధించి ప్రణాళిక రూపకల్పన కోసం ఆర్ఎఫ్ పీ తయారు చేసేందు కు కూడా అథారిటీ ఆమోదాన్ని తెలిపింది.



ఏలూరు నుంచి ప్రకాశం వరకూ 9 జిల్లాల్లో అభివృద్ధి ప్రణాళికల్ని రూపోదించేలా అథారిటీ సమావేశంలో సీఎం ఆదేశాలు జారీ చేశారు. రాజధానిలోని అన్ని భవనాలు, కార్యాలయాలకు ఓ సెంట్రల్ కూలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం నిర్దేశించారు. డక్ట్ ల ద్వారా పైపుల నుంచి ఇళ్లు, కార్యాలయాలకు ఇది చేరేలా వ్యవస్థ ఏర్పా టు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బల్క్ చిల్లింగ్ యంత్రాల తయారీ సంస్థలు ఏపీలో ఉన్నాయని వీటిని సమర్థంగా వినియోగించుకోవా లని సీఎం దిశానిర్దేశం చేశారు. బ్లూ గ్రీన్ సిటీగా నిర్మితం అవుతున్న అమరావతిలో కొత్త సాంకేతిక వ్యవస్థలపై విస్తృతమైన అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు.

అమరావతి రాజధాని ప్రాంతంలో నిర్మితం అయ్యే ప్రతీ టౌన్ షిప్ లో నూ వర్క్ ఫ్రమ్ హోమ్ సహా లివబుల్, కమర్షియ ల్ కార్యకలాపాల కేంద్రాలుగా ఉండాలని సూచిం చారు. రాజధాని ప్రాంతంలో ఎకనమిక్ యాక్టివిటీ ఉ ఒడేలా ప్రణాళికలు ఉండాలని సీఎం అధికారుల కు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో నిర్మించే ఆస్పత్రుల్లో రోగుల అటెండెంట్లకు కూడా వసతి ఉ ఒడేలా చూడాలన్నారు.

రాజధాని ప్రాంతంలో హోటళ్లు, కన్వెన్షన్ కేంద్రాలను వేగంగా అందుబాటులోకి తేవాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, సీఎస్ జి. సాయి ప్రసాద్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ, సీఆర్డీఏ అధికారులు హాజరయ్యారు






## పెద్ది టికెట్ రేట్ల పెంపుకు ఏపీ గ్రీన్ సిగ్నల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పెద్ది' టికెట్ ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ.. విడుదలైన మొదటి వారం లేదా పది రోజులు అదనపు ధరలతో పాటు రోజుకు 5 ఆటలు ప్రదర్శించుకునేందుకు అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 3వ తేదీ రాత్రి ప్రదర్శించే ప్రత్యేక ప్రీమియర్ షో టికెట్ ధరను +టూతో కలిపి రూ. 600గా నిర్ణయించారు. ఆ తర్వాత సాధారణ రోజుల్లో సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్ ధరపై రూ. 100, అలాగే మల్టీప్లెక్స్‌లలో రూ. 125 చొప్పున అదనంగా పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే.. తెలంగాణలో మాత్రం 'పెద్ది' చిత్రానికి టికెట్ ధరల పెంపు ఉండకపోవచ్చని తెలుస్తోంది. రేట్ల పెంపుదలపై కోర్టులో దాఖలైన పిటిషన్ విచారణ ఆలస్యం అవుతుండటంతోఈ సినిమా విడుదలకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో చిత్ర యూనిట్ తమ పిటిషన్‌ను ఉ పసంహరించుకుంది. దీనివల్ల నైజాం ప్రాంతంలో ఈ సినిమా సాధారణ ప్రభుత్వ ధరలతోనే విడుదల కానున్నట్లుగా సమాచారం.

## నా కంట్రోల్‌లో లేవు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో వస్తున్న 'పెద్ది' సినిమా జూన్ 4న విడుదల కానుండగా.. ప్రమోషన్స్‌లో జోరు పెంచారు చిత్ర బృందం. ఇందులో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్ చరణ్ తనపై వస్తున్న ట్రోల్స్‌పై స్పందించాడు. 'ట్రోలింగ్స్‌పై నాకు ఎలాంటి అభిప్రాయం లేదు. నా కంట్రోల్‌లో లేని దాని గురించి నేనేం మాట్లాడగలను. అదుపు చేయలేని విషయాలపై నేను స్పందించను. ఒక్కటి మాత్రం చెప్పగలను. మేం తీసే సినిమా అందరికీ నచ్చాలని లేదు.. కానీ మా శ్రమను గుర్తిస్తారని ఆశిస్తున్నాం. అంతే కాదు.. పెద్ది సినిమా నా కెరీర్ బెస్ట్ మూవీ అవుతుందనే నమ్మకం ఉంది' అంటూ ధీమా వ్యక్తం చేశాడు.

## నవ్వడం మర్చిపోయా

నేహా ధూపియా.. తాజాగా తన కెరీర్ తొలి రోజుల్లో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని షేర్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. తన వృత్తిపరమైన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసిన ఒక సంఘటన గురించి నేహా ధూపియా ఇటీవల ప్రముఖ నటి హుమా ఖురేషీతో జరిగిన ఒక ఇంటర్వ్యూలో సుదీర్ఘంగా మాట్లాడింది. సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన కొత్తలో ఒక ప్రముఖ కాస్టింగ్ డైరెక్టర్ తనను ఉద్దేశించి చేసిన కామెంట్ తన మనసుపై ఎంతటి బలమైన ముద్ర వేసిందో గుర్తుచేసుకుంది. ఆడిషన్స్ ఇచ్చే సమయంలో సదరు కాస్టింగ్ డైరెక్టర్ తన దగ్గరకు వచ్చి.. -నువ్వు ఆడిషన్స్ ఇచ్చేటప్పుడు అస్సలు నవ్వకు.. నీ నవ్వు చాలా బిగ్గరగా ఉంటుంది- అని నిర్మొహమాటంగా ముఖం మీదే చెప్పేశాడని నేహా ధూపియా అసలు నిజాన్ని బయటపెట్టింది. ఆ కాస్టింగ్ డైరెక్టర్ చేసిన వ్యాఖ్య ఇతరులకు చాలా చిన్న విషయంగా అనిపించవచ్చు కానీ.. ఒక నటిగా కెరీర్ బిల్డ్ చేసుకుంటున్న తనకు మాత్రం అది చాలా మానసిక వేదనను మిగిల్చిందని నేహా అంగీకరించింది.





## రణ్‌వీర్‌కు ఆర్జీవీ సపోర్ట్

డాన్ 3 వివాదంపై సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ) తనదైన శైలిలో స్పందించారు. -డాన్ 3- చిత్రానికి సంబంధించి రణ్‌వీర్ సింగ్‌కు ఆయన పూర్తి మద్దతు ప్రకటించారు. ఒక సినిమాకు ఎవరిని ఎంపిక చేసుకోవాలనేది పూర్తిగా దర్శకుడు ఫర్హాన్ అఖ్తర్ వ్యక్తిగత, వృత్తిపరమైన నిర్ణయమని ఇందులో మూడో వ్యక్తి జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. ఇదే క్రమంలో ఆర్జీవీ సినిమా పరిశ్రమలోని కార్మిక సంఘాలపై, ఎఫ్‌డబ్ల్యూఐఇ ఈ వంటి సంస్థలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కొన్ని సందర్భాల్లో ఇలాంటి సంఘాలు చిత్ర నిర్మాణ స్వేచ్ఛను హరిస్తున్నాయని.. అవసరమైతే వాటిపై నిషేధం విధించాలనే డిమాండ్‌ను కూడా తెరపైకి తెచ్చారు. కళాకారులు, దర్శకుల హక్కులను అణచివేసేలా యూనియన్ల తీరు ఉ ఒడకూడదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో చిత్రనిర్మాతలు ఎదుర్కొంటున్న సవాళ్లు బడ్జెట్ లేదా కథకు మాత్రమే పరిమితం కావడం లేదు. సోషల్ మీడియా ట్రోలింగ్ .. పరిశ్రమలోని అంతర్గత రాజకీయాలు దర్శకుల ఆలోచనలకు అడ్డుకట్ట వేస్తున్నాయి. ఫర్హాన్ అఖ్తర్ వంటి ప్రతిభావంతుడైన దర్శకుడు కొత్త ప్రయోగానికి పూనుకున్నప్పుడు అతనికి మద్దతు ఇవ్వాల్సింది పోయి అడ్డంకులు సృష్టించడం సరికాదనే చర్చ పరిశ్రమ వర్గాల్లో నడుస్తోంది.



## జూన్ 7న చియాన్ 63 స్టార్ట్

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్.. ఇప్పుడు తన 63వ చిత్రం కోసం సిద్ధం అవుతున్నాడు. ఆనంద్ శంకర్ దర్శకత్వంలో సత్యజ్యోతి ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌కు సంబంధించిన అప్డేట్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఈ మేరకు 'చియాన్ 63 షూటింగ్ జూన్ 7న పూజా కార్యక్రమంతో గ్రాండ్‌గా ప్రారంభం కానుంది. ఇంకెందుకు ఆలస్యం.. బాణసంచా పేల్చి సంబరాలు చేసుకోండి!' అంటూ ఓ పోస్టర్ వైరల్ అవుతుండగా.. ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ఈ జూన్‌లో స్టార్ట్ అయ్యే మొదటి షెడ్యూల్ చెన్నై, దాని పరిసర ప్రాంతాలలో చిత్రీకరించనున్నారట.

# నేడు ఐపీఎల్ ఫైనల్

## టైటిల్ పోరులో ఆర్‌సీబీతో గుజరాత్ ఢీ







రెండు నెలల పాటు క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ ముగింపు దశకు చేరుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియమైన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం రాత్రి జరగబోయే ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, మాజీ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడనున్నాయి. లీగ్ దశలో అద్భుత ప్రదర్శన చేసి, క్వాలిఫైయర్-1లో గుజరాత్‌ను మట్టికరిపించి ఆర్‌సీబీ నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లగా.. క్వాలిఫైయర్-2లో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి గుజరాత్ టైటాన్స్ టైటిల్ పోరుకు అర్హత సాధించింది. బ్యాటింగ్ వీరుల ఆర్‌సీబీకి, వ్యూహాత్మక బౌలింగ్ లైనప్ ఉన్న గుజరాత్‌కు మధ్య జరగబోయే ఈ ఫైనల్ మ్యాచ్ క్రికెట్ అభిమానులకు అసలైన మజాను అందించడం ఖాయంగా కనిపిస్తోంది.

అహ్మదాబాద్, మే 30: గత ఏడాది విజేతగా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఈసారి కూడా బ్యాక్-టు-బ్యాక్ టైటిల్స్ సాధించాలనే పట్టుదలతో ఉంది. ఈ సీజన్‌లో ఆర్‌సీబీ 'భయం లేని' దూకుడు ముద్రతో చెలరేగిపోతోంది. కెప్టెన్ రజత్ పటీదార్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. క్వాలిఫైయర్-1లో కేవలం 33 బంతుల్లోనే 93 పరుగులతో గుజరాత్‌పై ఆడిన ఇన్నింగ్స్ ఈ ఫైనల్‌లోనూ ప్రత్యర్థికి హెచ్చరికగా నిలిచింది. రన్ మెషీన్ విరాట్ కోహ్లి, ఫిల్ సాల్ట్, దేవదత్ పడిక్కల్, వెంకటేష్ అయ్యర్, ఫినిషర్లు టిమ్ డేవిడ్, జితేశ్ శర్మలతో కూడిన ఆర్‌సీబీ బ్యాటింగ్ లైనప్ అత్యంత లోతుగా, ప్రమాదకరంగా ఉంది. బౌలింగ్ విషయానికి వస్తే పర్పుల్ క్యాప్ రేసులో దూసుకెళ్తున్న పేసర్ భువనేశ్వర్ కుమార్, పవర్‌ప్లేలో జేకబ్ డఫీతో కలిసి ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను వణికించడానికి సిద్ధమయ్యాడు. వీరికి తోడు జోష్ హేజిల్‌వుడ్, రసిఖ్ సలామ్ మరియు ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్య బౌలింగ్ విభాగానికి కొండంత బలాన్ని ఇస్తున్నారు.

సొంత గడ్డపై గిల్ సేన ప్రతీకారం తీర్చుకుంటుందా?


క్వాలిఫైయర్-1లో ఆర్‌సీబీ చేతిలో ఎదురైన 92 పరుగుల ఘోర పరాభవానికి సొంత మైదానంలో ప్రతీకారం తీర్చుకోవాలని గుజరాత్ టైటాన్స్ భావిస్తోంది. గుజరాత్ బ్యాటింగ్ అంతా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్ చుట్టూనే తిరుగుతోంది. గిల్, సాయి సుదర్శన్ ఇద్దరూ ఈ సీజన్‌లో 700 పరుగుల మార్కును దాటి ఆరెంజ్ క్యాప్ రేసులో ఉన్నారు. క్వాలిఫైయర్-2లో సెంచరీతో చెలరేగిన గిల్, తన హోమ్ గ్రౌండ్‌లో చెలరేగాలని చూస్తున్నాడు. లోయర్ ఆర్డర్‌లో రాహుల్ తెవాటియా మెరుపులు ఆ జట్టుకు కీలకం. అహ్మదాబాద్ పిచ్‌పై ఆర్‌సీబీని కట్టడి చేయగల సత్తా గుజరాత్ బౌలర్లకు ఉంది.

## రెండో టీ20లో భారత్ చిత్తు




మహిళల పొట్టి ప్రపంచకప్ సన్నాహక సిరీస్‌లో భారత జట్టుకు ఇంగ్లండ్ షాకిచ్చింది. తొలి టీ20లో విజయంతో జోరుమీదున్న టీమిండియాను రెండో మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు చిత్తు చేసింది. ఫ్రేయా కెంప్(39 నాటౌట్), అమీ జోన్స్(28) రాణించగా భారత్‌కు 169 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన ఇంగ్లండ్ పరుగులతో గెలుపొంది సిరీస్ సమం చేసింది. మంధాన(32), యస్తికా భాటియా(33) పోరాడినా మిగతా వాళ్లు చేతులెత్తేయడంతో హర్మన్‌ప్రీత్ సేన మ్యాచ్ చేజార్చుకుంది. ఇంగ్లండ్ గడ్డపై విజయంతో ప్రపంచకప్ సన్నాహక సిరీస్‌ను ఆరంభించిన భారత జట్టు రెండో మ్యాచ్‌లో తేలిపోయింది. ప్రత్యర్థిని కట్టడి చేయడంలో విఫలమైన టీమిండియా.. 169 పరుగుల లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. భారీ ఛేదనలో ఓపెనర్లు షఫాలీ వర్మ(22), స్మృతి మంధాన(32)లు దూకుడుగా ఆడినా ఇంగ్లండ్ బౌలర్లు వికెట్ల వేటతో పరుగులు వేగాన్ని అడ్డుకున్నారు. డేంజరస్ షఫాలీని లారెన్ బెల్ పెవిలియన్ పంపగా.. యస్తికా భాటియా(33), మంధాన పవర్ ప్లేలో స్కోర్ 40 దాటించారు. అనంతరం ఫ్రేయా కెంప్ ఓవర్లో రెండు ఫోర్లు బాదిన మంధాన చివరి బంతికి సిక్సర్ కొట్టబోయి క్యాప్సే చేతికి చిక్కింది. దాంతో రెండో వికెట్ 43 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. మంధాన ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(28) బిగ్ షాట్లతో అలరించింది. ఈ క్రమంలోనే టీ20ల్లో నాలుగు వేల పరుగులు పూర్తి చేసుకుంది. యస్తిక రిటైర్డ్ హర్ట్‌గా డగౌట్ చేరగా.. జెమీమా రోడ్రిగ్స్(1), దీప్తి శర్మ(2)లు విఫలమయ్యారు. అరుంధతి రెడ్డి(4 నాటౌట్), శ్రేయాంక పాటిల్(6)లు సైతం ఇలా వచ్చి అలా వెళ్లడంతో భారత్ 9 వికెట్ల నష్టానికి 142 పరుగులే చేసింది. ఫలితంగా 26 పరుగుల తేడాతో గెలిచి సిరీస్ సమం చేసింది. నిర్ణయాత్మక మూడో టీ20 జూన్ 2న జరుగనుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ 21 పరుగులకే తొలి వికెట్ కోల్పోయింది. తొలి అంతర్జాతీయ టీ20 ఆడుతున్న నందిని శర్మ(1-36) ఓవర్లో సోఫియా డంక్లే(10) వికెట్ కీపర్ రీచా ఘోష్ చేతికి చిక్కింది. ఆ తర్వాత డానీ వ్యాట్(29), అమీ జోన్స్ (28) భారత బౌలర్లను ఉతికేస్తూ స్కోర్ బోర్డును ఉరికించారు. వ్యాట్ ఔటయ్యాక.. అలిసే క్యాప్సే(28), హీథర్ నైట్(18)లు మిడిల్ ఓవర్లలో చెలరేగగా.. డెత్ ఓవర్లలో ఫ్రేయా కెంప్(39 నాటౌట్), డానియెల్లే గిబ్సన్ (11 నాటౌట్) దంచేశారు. వీరిద్దరు ఆరో వికెట్‌కు 42 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. దాంతో, ఇంగ్లండ్ నిర్ణీత ఓవర్లలో 168 పరుగులు చేయగలిగింది.

## ఏషియన్ గేమ్స్ నుంచి వినేశ్ ఔట్



2026 ఆసియా క్రీడల్లో పాల్గొనాలన్న రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఆశలు ఆవిరయ్యాయి. శనివారం ఏషియన్ గేమ్స్ కోసం జరుగుతోన్న సెలెక్షన్ ట్రయల్స్‌లో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఆమె ఓడిపోయారు. 53 కేజీల విభాగంలో మీనాక్షి గోయత్ చేతిలో 4-6 తేడాతో పరాజయం చవిచూశారు. హోరాహోరీగా సాగిన పోరులో వినేశ్, మీనాక్షి చాలాసేపు పోటీపడ్డారు. చివరికి విజయం మాత్రం మీనాక్షికి దక్కడంతో ఆమె ఫైనల్‌కు చేరుకున్నారు. వినేశ్ ఈ పోటీల్లో పాల్గొనేందుకు రెజ్లింగ్ సమాఖ్యతో పోరాడారు. ఆ క్రమంలో సుప్రీంకోర్టు వరకు వెళ్లి.. ట్రయల్స్‌లో పాల్గొనేందుకు అనుమతులు పొందారు. ఇక, ట్రయల్స్‌లో ఓటమి అనంతరం వినేశ్ స్పందించారు. “నేను ఓడిపోలేదు. నేను వ్యవస్థతో పోరాడుతున్నాను. నేను ఒంటరి పోరాటం చేస్తున్నాను. నేను ప్రతిదాని కోసం



"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948**, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467